క్లుప్తంగా

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలి

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటిపాక యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవల్లి కవిత, కార్తీక్‌గౌడ్, చాంద్ పాషా, సైదులు, యాదయ్య, జీవన్, ఎలిజబెత్, మణెమ్మ పాల్గొన్నారు.

'పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు'

చిట్యాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నట్లు ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్‌యాదవ్ విమర్శించారు. చిట్యాలలో మంగళవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎండీ.జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షుడు వర్కాల గోపాల్, పట్టణ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె.షరీఫ్, మేకల భిక్షం, బాలరాజు, రావుల చినవెంకన్న, బొల్లగొని లింగయ్య పాల్గొన్నారు.

బోరు మోటార్ ప్రారంభం

చండూరు : కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఇటీవల బోరు వేయించారు. మంగళవారం బోరు మోటారును హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఫౌండేషన్ సభ్యుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు.

పశు వైద్యశిబిరం

కట్టంగూర్ : పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ మండల పశువైద్యాధికారి బిక్యానాయక్ అన్నారు. కట్టంగూర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గోపాలమిత్ర చెరుకు శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది సంజయ్, సైదమ్మ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన మిషన్ భగీరథ కార్మికులు

నల్లగొండ టౌన్ : మిషన్ భగీరథలో పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు కార్మికులు తరలివెళ్లే వాహనాలను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుగుడు కృష్ణ, ఎండీ జాని, పాత శ్రీను, కుమార్, రఫి, సత్యనారాయణ, శ్రీనాథ్, సర్దార్, రవి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు

దాడికి పాల్పడినవారిని శిక్షించాలి

నార్కట్‌పల్లి : మండలంలోని ఎనుగులదోరి గ్రామంలో విద్యుత్ బకాయిల వసూళ్లకు వెళ్లిన సిబ్బందిపై దాడిచేసి పన్నాల వెంకట్‌రెడ్డి, పన్నాల నరేందర్‌రెడ్డి, పన్నాల కృష్ణారెడ్డిలను శిక్షించాలని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్లగొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి దామనూరు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అక్కెనపల్లి ఎఫ్‌సీఎస్ డైరెక్టర్, కొమ్ము యాదయ్యమహారాజ్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

నల్లగొండ క్రైం : నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే 21 ద్విచక్ర వాహనాలను పట్టణ పోలీస్‌లు మంగళవారం సీజ్ చేశారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్ లేకుండా, మైనర్లు నడుపుతున్న బైక్‌లను పోలీసులు గుర్తించి వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మైనర్లకు బైక్‌లను ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్‌ఐ సంపత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల : మున్సిపాలిటీ పరిధి శివనేనిగూడెం (ఒకటో వార్డు) శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న దర్గా నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. మహాలింగం చెరువుకు చెందిన భూమి సర్వే నంబర్ 13లో అక్రమంగా దర్గా నిర్మాణాన్ని చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహ, కూరెళ్ల శ్రీను, నాయకులు పల్లె వెంకన్న, మాస శ్రీనివాస్, జిట్ట కృష్ణ, కోళ్ళ స్వామి, గంజి గోవర్ధన్, మైల ప్రవీణ్‌కుమార్, అభినవ్‌కుమార్ పాల్గొన్నారు.

పలివెల రైతుల కష్టాలు తీరేనా!

- వాగు అవతల వ్యవసాయ భూములు
- నిరంతరం వాగు పారుతుండడంతో పంట తెచ్చుకోలేని దుస్థితి
- హైలెవల్ వంతెన నిర్మించాలని రైతుల వేడుకోలు



నీళ్లలో నుంచి నడుచుకుంటూ వ్యవసాయ భూముల వద్దకు వెళ్తున్న రైతులు (ఫైల్)

మునుగోడు : ప్రతి ఏటా కురిసే వర్షాలకు మునుగోడు పెద్ద వాగు జీవ నదిలా పారుతుంది. దీంతో మండలంలోని పలివెల గ్రామ రైతుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మండలంలో దాదాపు 12 గ్రామాలను ఆనుకుని ఉన్న వాగు పలివెల గ్రామ శివారు వెంట పారుతోంది. ఆ గ్రామ శివారులో చీకటిమామిడి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో 22 ఏళ్ల క్రితం మునుగోడు పెద్ద చెరువులోకి నీరు మళ్లించేందుకు ఫీడర్ ఛానల్ కోసం ఆనకట్ట కట్టారు. వాగు పారిన సమయంలో ఆ ఆనకట్ట వద్ద 2 నెలల వరకు దాదాపు 5 అడుగులకు పైగా నీరు నిలిచి ఉంటుంది. దీంతో ఆనకట్టకు 20 మీటర్ల దూరంలో ఉన్న దారిలో నీరు పూర్తిగా నిలుస్తోంది. నీరు నిలవడంతో ఆ రోడ్డు వెంట కనీసం కాలినడకన వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గత ఏడాది నవంబర్ మాసం నుంచి ఇప్పటివరకు వాగు పారుతూనే ఉండడంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపే రైతులు, ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. వాగుపై వంతెన నిర్మించాలని ఇటీవల జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆ గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గ్రామస్తులు కోరగా ఆయన హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఎలాంటి పనులు చేపట్టడం లేదని రైతులు వాపోతున్నారు.

200 మంది రైతులకు ఇబ్బందులు..

దాదాపు 200 మంది రైతులు వాగు అవతల సుమారు 1000 ఎకరాల్లో పత్తి, ఇతర పంటలు సాగు చేసుకుంటారు. ఆ రోడ్డు వెంట వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో చేతికి వచ్చిన పంటలను కొందరు రైతులు చేలపైనే వదిలేస్తున్నారు. మరికొందరు రైతులు చీకటిమామిడి గ్రామం మీదుగా దాదాపు 15 కిలో మీటర్లు అదనపు ప్రయాణం చేసి తమ పంటలు ఇంటికి చేర్చుకుంటున్నారు. వాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని రైతులు, ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కోరుతున్నారు.

హైలెవల్ వంతెన నిర్మించాలి



ఈ ఏడాది వాగు నిరంతరాయంగా పారుతుండడంలో వాగు అవతల భూములు కలిగిన రైతుల పంట చేతికి అందకుండా పోయింది. వర్షాలు వచ్చిన ప్రతిసారి ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలి. అప్పుడే రైతుల ఇబ్బందులు తొలగిపోతాయి.

–చెరుపల్లి వెంకన్న, పలివెల బీజేపీ నాయకుడు

యాసంగి పంట సాగుచేయలేదు



నాకు వాగు అవతల 5 ఎకరాల భూమి ఉంది. అందులో ప్రతి ఏటా పత్తి, వరి పంటలు సాగు చేస్తా. వాగు నిరంతరం పారుతుండడంతో కాలినడకతప్ప ఎలాంటి వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. దీంతో యాసంగి వరి పంట సాగు చేయలేదు. పండిన పత్తిని చీకటిమామిడి గ్రామం మీదుగా తీసుకొచ్చుకున్నా. దీంతో అదనపు భారం పడుతోంది.

– పంతంగి గిరి, రైతు పలివెల

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కేతేపల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలవారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలుచేస్తున్నారని తెలిపారు. వాటిని కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో బొల్లెపల్లి రమేష్, బొల్లెపల్లి చంద్రయ్య, ఎడ్ల అబ్బులు, పెరిక గిరిబాబు, సూరారపు కృష్ణయ్య, బి.ఉపేందర్, వంటిపాక వెంకటయ్య, కుమ్మరి ఉపేందర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కె.సైదిరెడ్డి, చిలుకూరి అంజయ్య, ఎడ్ల హానోక్, అనుముల సత్యనారాయణ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చిట్యాల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీపీ కొలను సునితవెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మయాదగిరిగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

నకిరేకల్ : పేదవర్గాల ప్రజల సంక్షేమానికిసీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం నడిగూడెంలో రూ.20 లక్షలతో పంచాయతీ భవనం, సీసీ రోడ్డు, ఒగోడు జెడ్పీ హైస్కూల్లో మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, ఆయా గ్రామాల సర్పంచులు మాద నాగరాజు, అబ్బగోని విజయలక్ష్మీశ్రీను, ఎంఈఓ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : కల్యాణలక్ష్మి షాదీముబాకర్ పథకాలు పేదింటి ఆడపడుచులకు వరంలాంటివని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. మంగళవారం ఊట్కూరు గ్రామంలో మహంకాళమ్మ దేవత ఆలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేసేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనిత, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనువాసులు, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్తార్, ఆర్‌ఐ నవీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ఎనిమల్ బర్త్ సెంటర్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : వేసవి కాలంలో పట్టణంలో తాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి నీలగిరి పట్టణంలోని తాగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరాకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని, ట్యాంకులను, పైప్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎనిమల్ బర్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న శునకాలను పట్టుకొచ్చి సంతాన రహిత ఆపరేషన్లు చేసి వదిలేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వర్మీ కంపోస్టు యార్డును పరిశీలించారు. పెరట్లో తోటలకు, పూల మొక్కలకు, కూరగాయల మొక్కలకు స్వచ్ఛమైన సేంద్రియ ఎరువును వినియోగించుకునేలా ఎరువును మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎరువు కావాల్సినవారు 7013957178 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తుజాఅలీ, ఏఈ దిలీప్ పాల్గొన్నారు.

రెండోరోజు మూసీ నదిలో భక్తుల కిటకిట



బోనాలు తీసుకెళ్తున్న భక్తులు

కేతేపల్లి : మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామ సమీపంలో మూసీ నది ఒడ్డున గంగా భవాని జాతరకు రెండోరోజు మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చారు. నకిరేకల్ పరిసర ప్రాంతాల నుంచి సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరకు వెళ్లిన భక్తులు తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో మూసీ నది ఒడ్డున ఉన్న గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నదిలోని ఇసుక దిబ్బలు, నదిపై నిర్మించిన పురాతన, నూతన వంతెనల కింద టెంట్లు వేసుకొని వంటావార్పు చేపట్టారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోనం వండే పాలు, పెరుగు, బియ్యం, పసుపు కుంకుమ వంటి నవధాన్యాలున్న గంపలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం బోనాలు వండిన మహిళలు దేవతకు నైవేద్యాన్ని సమర్పించారు. కాలికి గజ్జె కట్టి నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. కోరిన కోరికలు తీరిన భక్తులు యాటలు, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు తలనీలాలు సమర్పించారు. సుమారు 50వేల మంది భక్తులు ఈ జాతరకు హాజరయ్యారు. ఉప్పలపహాడ్ బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఆగిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ముదిరెడ్డి యాదగిరిరెడ్డి ఏర్పాట్లు చేశారు.

15 నుంచి శక్తి కేంద్రాల సభలు

చిట్యాల : ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లోని బీజేపీ శక్తి కేంద్రాల్లో నిర్వహించనున్న సభలను విజయవంతం చేయాలని బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, పార్టీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ కోరారు. చిట్యాలలో మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల : మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామ మాజీ సర్పంచ్ కంపె మల్లయ్య(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం తాళ్ళవెల్లెంల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కంపె మల్లయ్య చిత్రపటానికి రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనారోగ్యానికి గురైన గంజి దామోదర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహగౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పజ్జూరి అజయ్‌కుమార్‌రెడ్డి, అచ్చాలు, స్వామి, జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్ షీట్స్ పంపిణీ

నల్లగొండ టూటౌన్ : ఈ నెల 9 నుంచి 12 వరకు బిహార్‌లో జరగనున్న జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్న 12 మంది జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులకు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగ్జీవన్, ప్రధాన కార్యదర్శి శంభులింగం మంగళవారం ట్రాక్ షీట్స్ అందజేశారు. జాతీయ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

గోపలాయపల్లిలో హోమం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితులు హోమం నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానకిరామ పంతులు, భీష్మాచారి పంతులు, చైర్మన్ వెంకట నర్సింహారెడ్డి, గోసుల భద్రాచలం, యాట సైదులు, గాలి ఆంజనేయులు, గుండాల జితేందర్‌రెడ్డి, గుత్తా కృష్ణారెడ్డి, దార యాదయ్య, మచ్చ కృష్ణ, సారయ్య తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ : ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ (పీపీఎల్) నూతన కమిటీని మంగళవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లాలోని గురుకుల కళాశాలలోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు అంతా కలిసి కమిటీగా ఏర్పడ్డారు. అధ్యక్షుడిగా ఆకులపల్లి శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శిగా దశరథతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాతంగి రాములు, దారం శ్రీనివాస్, శ్రీనులు ఉన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మునుగోడు : సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : రాష్ట్రంలో గొల్ల కురుమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చండూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో మర్రిగూడ, నాంపల్లి, మునుగోడు, చండూరు మండలాలకు చెందిన రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం దేశవ్యాప్తంగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టిందన్నారు. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రాన్ని సందర్శించి పథకం అమలుతీరును ప్రశంసించారన్నారు. అనంతరం గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ గొర్రెల, మేకల అభివృద్ధి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో త్వరలో మటన్ క్యాంటీన్లు ప్రారంభిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో గొర్రెల పెంపకందారుల సమస్యలు తెలుసుకోవడానికే పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో పెంపకందారులకు పింఛన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, పశు సంవర్ధక శాఖ జేడీ యాదగిరి, ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, ఆయా మండలాల ఏడీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

మునుగోడు : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంగూడెం, రావిగూడెం గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులతోపాటు కచలాపురం, మునుగోడు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 176 గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ పథకం నుంచి రూ. 33 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాలుగైదు నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కర్నాటి స్వామి, సర్పంచ్‌లు సురిగి చలపతి, గుర్జ అరుణ, గుర్రం సత్యం, మిర్యాల వెంకన్న, ఎంపీటీసీలు అనంత వీణలింగస్వామి, ఈద నిర్మలశరత్‌బాబు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, ఎంపీడీఓ జానయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తరెడ్డి పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కచలాపురం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ కర్నాటి స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పక్కా ఇళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం



చీమలగడ్డలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆరోపించారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా నకిరేకల్‌లోని చీమలగడ్డలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమలగడ్డలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీను, చెనగాని రాజశేఖర్, యూసఫ్, చెరుపల్లి సైదులు, పశుపతి, రఘుపతి, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సిబ్బందిని నియమించాలి

సాక్షి ఎఫెక్ట్..

మునుగోడు : మండలంలోని రావిగూడెం గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ సిబ్బందిని రెండు రోజుల్లో నియమించాలని ఆ గ్రామ కార్యదర్శికి మండల పంచాయతీ అధికారి సుమలత ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సర్పంచే సఫాయిగా మారి అనే కథనం సాక్షి దినపత్రిలో ప్రచురితం కాగా ఎంపీఓ స్పందించారు. రెండు నెలల క్రితమే గ్రామ పాలకవర్గ తీర్మానం చేసి నూతన సిబ్బందిని పెట్టుకోవాలని సూచించినా ఎందుకు నిర్లక్ష్యం చేశారని కార్యదర్శిపై మండిపడ్డారు. గ్రామంలో లేని పక్షంలో పక్క గ్రామం నుంచి పనిచేసేందుకు ముందుకు వస్తే వారినైనా తీసుకోవాలని సూచించారు.

వైభవంగా లింగమంతులస్వామి జాతర




పూజలో పాల్గొన్న చాడ కిషన్ రెడ్డి

నలగొండ : మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడలో మంగళవారం శ్రీ లింగమంతుల స్వామి జాతర వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షంయాదవ్, మర్రి సత్తయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, దొండ మల్లేష్, సుంకరబోయిన పెద్దలు, కుర్ర రామచంద్రు, బుర్ర యాదయ్య, నగేష్, శంకర్, వంగూరి మహేష్, సుంకరబోయిన రాములు, కొత్త మాధవ్, దూదిమెట్ల వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల పండుగ

నల్లగొండ టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నల్లగొండ, ఖమ్మం పాఠశాలల విద్యార్థులకు స్థానిక ఎస్‌బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో పాఠశాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన బొమ్మలు, చిత్రలేఖనం ప్రదర్శనను తీగల మోహన్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సునీల్‌కుమార్, భీమయ్య, బాబురావు, విద్యాసాగర్‌రెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి, నేతి రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలం మామిడాల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం మాజీ ఎంపీటీసీ పాదూరి నాగమణి శ్రీనివాస్‌రెడ్డి టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మామిడాల గ్రామానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. తొమ్మిది సంవత్సరాలుగా మామిడాల జెడ్పీహెచ్‌ఎస్ టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెద్దు నాగరాణిఅంబేద్కర్, యాపలగూడెం సర్పంచ్ పిచ్చిరెడ్డి, వార్డు మెంబర్ గోనె కరుణాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నల్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి తపాలా శాఖ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్

రామగిరి(నల్లగొండ) : ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో అమిత్‌పెక్స్ కార్యక్రమంలో భాగంగా ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నల్లగొండ డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ కె.రఘునాథ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ ముద్రించిన పోస్టల్ స్టాంపులను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆడ పిల్లల భవిష్యత్‌కు భరోసా కల్పించేలా తపాలా శాఖ ద్వారా తీసుకొచ్చిన సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ఈ నెల 9, 10వ తేదీల్లో నల్లగొండ డివిజన్‌లో 2400 తెరవాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాల లోపు ఆడ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు దగ్గరలోని పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ప్రారంభించాలని కోరారు.

'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ

రామగిరి(నల్లగొండ) : ఐఐటీ జేఈఈ మెయిన్స్ 2023 జనవరి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు చైర్మన్ చందా కృష్ణమూర్తి తెలిపారు. కళాశాలకు చెందిన బి.శివ 98.5 పర్సంటైల్ సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడని పేర్కొన్నారు. జే.గణేశ్ 95.14, వి.సిరి 93.77, ఆర్.చరణ్ ప్రకాష్ 93.04, కె.జశ్వంత్ 92.11, ఎస్.నిఖిత 90.77, వై. శ్రీకీర్తి 90.18 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులకు కళాశాల డైరెక్టర్ ఏ.నరేందర్‌బాబు, ఎన్.శ్రీధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 20వ వార్డు గొల్లగూడలో కత్తుల పిచ్చమ్మ కుటుంబానికి రూ.10 వేలు, శివాజీనగర్‌కు చెందిన చెందిన జ్యోతి కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం 6 కుటుంబాలకు రూ. 40 వేల ఆర్థికసాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనిమద్దె సుమన్, నగేష్, ఇటికాల రాము, అయితగోని జానీ, జక్కల సత్తయ్య, కత్తుల కొండయ్య, సింగం సత్తయ్య, మల్లేశం పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని పగిడిమర్రిలో కాలు విరిగి చికిత్స పొందుతున్న వెంకటమ్మ, సింగం సైదులు, పార్వతమ్మలకు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ మంగళవారం రూ 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని మేళ్ల దుప్పలపల్లి గ్రామానికి చెందిన యనిమిద్దె సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమన్, స్వామి గౌడ్, సత్తయ్య, ఎల్లేష్, వెంకట్‌రెడ్డి, ఐతగోని రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధి తానేదారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సిరిసాల రమేష్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్ ద్వారా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో దళితబంధు జిల్లా సమితి సభ్యులు లపంగి నరసింహ, ఉప సర్పంచ్ కొండా మహేందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రంగినేని యాదగిరిరావు, పగిళ్ల శంకర్, సురిగి సత్తయ్య, వట్టికోటి శేఖర్, వట్టికోటి సత్తయ్య, గంగాధర్, నక్క గిరి, ప్రవీణ్, మహేష్, శివచారి తదితరులు పాల్గొన్నారు.